RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 119 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 28-7-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్య**

ఆటవెలది

ఫోనుజూడబోకు పొద్దస్తమానమ్ము
కంటిచూపు తగ్గి, కలుగు హాని
స్పీడుగేములాడి , సెల్ఫీలు దిగనేల
చదువు సంధ్యలెల్ల సంకనాకు

మీ
విజయ్ప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# స్థానిక తంత్రం


## నేటి మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ

- ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర.. బిల్లులు కేంద్రం వద్ద..
- ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి నిర్ణయం?
- కులగణన, రేషన్‌కార్డుల పంపిణీ, యూరియా నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష
- కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక అందితే దానిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ
- ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం!

**హైదరాబాద్,జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. దీనికి ముడిపడి ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సోమవారం మంత్రివర్గ భేటీలో కీలక చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 285(ఎ)ను సవరిస్తూ గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ రాజ్‌భవన్‌లోనే ఉంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లులపై ఏ

-మిగతా 2 లో





## స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లు పెట్టేందుకు రండి

- మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ**
దేశంలో స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లు పెట్టేందుకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, యువత ఆ దిశగా ఆలోచనలు చేయాలని కోరారు. ఆదివారం 124వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. క్రీడా రంగంలోని స్టార్టప్‌లకు పూర్తి మద్దతు ఇస్తానని తెలిపారు. ఇటీవలి కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని, అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. శుభాన్షు శుక్లా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్-ఎస్)కు వెళ్లి వచ్చాక దేశమంతా ఆనందంతో పొంగిపోయిందన్నారు. అలాగే, చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తరువాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు, చిన్నారులు సైతం అంతరిక్ష రంగం మీద ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దేశంలో విద్యార్థులు స్పేస్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని, ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో ముందుకు వస్తున్నారని తెలిపారు. దేశంలో ఐదేండ్ల క్రితం 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని, ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. 'ఇన్‌స్పైర్ మనక్ అభియాన్' ఈ పథకం విద్యార్థులు ఆవిష్కరణలు చేసేలా

-మిగతా 2 లో



## హరిద్వార్‌లో ఘోరం

- మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట
- ఆరుగురు మృతి.. పలువురికి గాయాలు
- కరెంట్ షాక్ పుకారుతో ప్రమాదం? అధికారుల దర్యాప్తు
- రాష్ట్రపతి, ప్రధాని, సీఎం సంతాపం

**హరిద్వార్ జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో గల మానసాదేవి ఆలయం వద్ద ఘోరం జరిగింది. ఆలయం మెట్ల మార్గంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారు. పలువురికి గాయాలయ్యాయి. ఆరుగురు భక్తులు చనిపోయిన విషయాన్ని హరిద్వార్ జిల్లా కలెక్టర్ మయూర్ దీక్షిత్ ధ్రువీకరించారు. ఇందులో నలుగురు యూపీకి చెందినవారు కాగా ఒకరు ఉత్తరాఖండ్, మరొకరు బీహార్‌కు చెందినవారున్నారు. ఇక గాయపడినవారిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

-మిగతా 2 లో



## కవితపై కేసులు ఎత్తేస్తే పార్టీని విలీనం చేస్తామన్నారు

- బీజేపీలో బీఆర్‌ఎస్‌ను కలిపేస్తామన్న కేటీఆర్ ప్రతిపాదన నిజమే
- కేటీఆర్‌కు దమ్ముంటే చర్చకు రావాలి
- రమేశ్‌ను నేను తీసుకొస్తా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**సుభాష్‌నగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎమ్మెల్సీ కవితపై కేసులు ఎత్తేస్తే.. బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం చేస్తామంటూ ఎంపీ సీఎం రమేశ్ ఎదుట కేటీఆర్ చేసిన ప్రతిపాదన వాస్తవమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దీనిపై కేటీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను వేదిక ఏర్పాటు చేసి సీఎం రమేశ్‌ను తీసుకొస్తానని.. తేదీ, సమయం నిర్ణయించి చర్చకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను

-మిగతా 2 లో

## ఆపరేషన్ సిందూర్ పై నేడు లోక్‌సభలో చర్చ

- వాడీవేడిగా జరగనున్నా వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు



**న్యూఢిల్లీ**
వారం రోజుల అవాంతరాలు, ప్రతిష్టంభన అనంతరం సోమవారం నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పూర్తిగా కేంద్రీకృతం కానున్న ప్రత్యేక చర్చ సోమవారం లోక్‌సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని సృష్టించే అవకాశం ఉంది. 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించగా సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది.భారత్,

-మిగతా 2 లో



## ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులపై అభిశంసన తీర్మానం!

- సిద్ధమవుతున్న అధికార, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులపై అభిశంసన తీర్మానానికి కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షం రెండూ సిద్ధం అవుతున్నాయి. ఈ సంవత్సరం బీహార్‌లో కీలకమైన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సీనియర్ న్యాయమూర్తుల తొలగింపుతో తనపై ఉన్న అవినీతి ముద్రను తగ్గించుకునేందుకు, 'అవినీతి వ్యతిరేక' సానుకూలతను పెంచుకునేందుకు దోహదపడుతుందని కేంద్రం భావిస్తోంది.
ఇద్దరు న్యాయమూర్తులు, రెండు వివాదాలు
అప్పటి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో కాలిపోయిన డబ్బుల కుప్పలు కనిపించిన తరువాత ప్రభుత్వం, ప్రతిపక్షం రెండూ ఆయనపై అభిశంసనకు సిద్ధమయ్యాయి. మరోపక్క తనను తొలగించాలని సిఫారసు చేసిన న్యాయవ్యవస్థ అంతర్గత నివేదికను సవాలు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మితవాద సంస్థ విశ్వ హిందూ పరిషత్ కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తరువాత

-మిగతా 2 లో

### నీళ్లు, నిధులు, నియామకాలు

## ఏమయ్యాయి?

కాంగ్రెస్ దోపిడీపై నిలదీస్తాం

- నీళ్లు ఏపీ సీఎం చంద్రబాబుకు, నిధులు రాహుల్ గాంధీకి,
- నియామకాలు చంద్రబాబు అనుచరులకు..
- 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



**భూపాలపల్లి/పరకాల జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం.. పదేండ్ల కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ఆదివారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నీళ్లు.. ఏపీ సీఎం చంద్రబాబుకు, నిధులు.. ఢిల్లీలోని రాహుల్ గాంధీకి, నియామకాలు చంద్రబాబు అనుచరులకు వెళ్తున్నాయని తెలిపారు.

-మిగతా 2 లో



## యూరియా బాధ్యత ప్రభుత్వానిదే

- రైతులు ఆందోళన చెందవద్దు: భట్టి
- అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దాలి: మంత్రి తుమ్మల
- ఆగస్టు 15 లోగా ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ: మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం చారిత్రాత్మకమైందన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర

-మిగతా 2 లో

## ఎరువుల కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్

మంత్రుల అండతో బ్లాక్‌కు తరలిస్తున్న నాయకులు : రాంచందర్‌రావు



**గద్వాల,జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 'కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల కొరతను సృష్టిస్తోంది. మంత్రుల అండతో నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 లక్షల టన్నుల యూరియా అడిగితే కేంద్రం 12 లక్షల టన్నులకుపైగా కేటాయించింది. అయినా రైతులు ఎందుకు ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఖమ్మంలోనే చర్చించేందుకు సిద్ధం' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

-మిగతా 2 లో

### విమానాశ్రయానికి రాణి

## రుద్రమదేవి పేరు పెట్టాలి

- రైతు డిక్లరేషన్ పూర్తిగా నీరుగార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆగస్టు 6న వరంగల్‌లో తెలంగాణ జాగృతి వార్షికోత్సవం : ఎమ్మెల్సీ కవిత



**నయీంనగర్ జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వరంగల్‌లో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎన్జీవోస్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు దాదాపు 789మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని,

-మిగతా 2 లో

# స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లు పెట్టేందుకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించే కార్యక్రమమని, ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని దీనికి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఆగస్టు 23న నేషనల్ స్పేస్ డే సందర్భంగా దేశ ప్రజలు తమ సూచనలు, సలహాలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

# కవితపై కేసులు ఎత్తేస్తే పార్టీని విలీనం చేస్తామన్నారు

(మొదటి పేజీ తరువాయి)

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని నిర్మించామని తెలిపారు. బీసీ డిక్లరేషన్ ముసుగులో ముస్లింలకు ఎక్కువ రిజర్వేషన్లను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్నుతోందని, ఇది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ అని సంజయ్ మండిపడ్డారు.రాష్ట్రంలో బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, వారికి అదనంగా 5శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని.. అట్లాంటప్పుడు అది బీసీ డిక్లరేషన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ముస్లింలను తొలగించి 42శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అమలు చేస్తేనే, మద్దతు ఇచ్చి, బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ముస్లిం ఓట్ల కోసమే బంజారాహిల్స్‌లో పెద్దమ్మ గుడిని కూల్చివేశారని సంజయ్ మండిపడ్డారు. బాధ్యులైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రణాళిక ప్రకారం తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందన్నారు. తెలంగాణలో బీజేపీ సొంతంగా పోటీ చేయబోతోందని, ఈసారి బీజేపీ అవకాశం ఇద్దామని ప్రజలు ఎదురుచూస్తున్నారని సంజయ్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై నేడు లోక్‌సభలో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం జరగకుండా కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి అ అవకాశాన్ని వినియోగించుకోనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు మొదటివారం ప్రతిపక్షాలు సృష్టించిన రభస కారణంగా వాయిదాల పర్వం కొనసాగింది.

# ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులపై అభిశంసన తీర్మానం!

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ శేఖర్ యాదవ్‌పై అభిశంసన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనను తొలగించాలని కోరుతూ 55 మంది ఎంపీల బృందం రాజ్యసభకు లేఖ కూడా రాసింది.

**33 శాతం హైకోర్టు పోస్టులు ఖాళీలు**

అయితే, అభిశంసనలు ప్రాధాన్యాంశంగా మారినప్పటికీ, న్యాయవ్యవస్థ దాని సంఖ్యా సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అడిగిన ప్రశ్నకు సమాధానంగా న్యాయ మంత్రిత్వ శాఖ అర్జున్ రామ్ మేఘ్వాల్ సమాధానం ఇస్తూ 371 (33 శాతం) హైకోర్టు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం 1,122 హైకోర్టు న్యాయమూర్తుల పోస్టులు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం 751 మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న 178 పోస్టులను భర్తీ చేయడానికి ప్రతిపాదనలను ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొలీజియం పరిశీలిస్తున్నాయి. 193 పోస్టులకు సంబంధించిన సిఫారసులు ఇంకా హైకోర్టు కొలీజియాల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

# యూరియా బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్‌లు దురిశెట్టి అనుదీప్, జితేష్ పాటిల్ సమీక్షించారు. 2 జిల్లాలో వర్షాభావం, గోదావరికి వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మక 'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేసే బాధ్యత సర్కారుదేనని రైతులు ఆందోళన చెందొద్దన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా తక్కువ ఉన్నదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాలు వర్షాలు, వరదల వల్ల.. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహంతో ముంపునకు గురవుతుందన్న తుమ్మల.. ఇటువంటప్పుడు అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15 నాటికి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# హరిద్వార్‌లో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

మిగతావారికి జిల్లా ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోందని అధికారులు వివరించారు. ఐదుగురికి తీవ్ర గాయాలైనట్టు తెలిపారు. ఆలయం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఉన్నతాధికారి వినరు శంకర్ పాండే తెలిపారు. క్షతగాత్రుల్లో ఎనిమిది మంది మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నట్టు తెలుస్తోంది. శ్రావణమాసం నేపథ్యంలో ఉత్తరాదిన ఆలయాలను భక్తులు పెద్ద ఎత్తున సందర్శించుకుంటారు. దీంతో మానసాదేవి ఆలయానికి కూడా ఆదివారం భక్తుల తాకిడి ఎక్కువైంది.

**కారణమేంటి..?**

ఆలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన వెనుక గల కారణాలేంటి అనేదానిపై పోలీసులు, అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఆలయ మెట్ల సమీపంలో ఓ ఓవర్‌హెడ్ విద్యుత్ వైర్ తెగి నడకదారిపై పడినట్టు ఒక పుకారు వ్యాపించింది. అప్పటికే అక్కడ భక్తులు కిక్కిరిసి ఉన్నారు. దీంతో ఈ పుకారుతో వారిలో గందరగోళం, ఆందోళన నెలకొన్నది. అది కాస్తా తొక్కిసలాటకు దారి తీసినట్టు తెలుస్తున్నది. అయితే విద్యుత్ వైర్ తెగిపడి విద్యుద్ఘాతం జరిగిందా? లేక అది పుకారేనా? అన్న విషయంపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే ఒకరు మాత్రం కరెంట్ షాక్‌కు గురై కాలిన గాయాలతో బాధపడుతున్నట్ట ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మిగతావారంతా తొక్కిసలాట వల్లే గాయపడ్డారని తెలుస్తున్నది.

తొక్కిసలాట ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోడీ.. బాధను వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందనీ, అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ పోలీసు విభాగానికి చెందిన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డీఆర్ఎఫ్)తో పాటు స్థానిక పోలీసులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని సీఎం తెలిపారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రకటించింది.

# స్థానిక తంత్రం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయమూ వెలువడలేదు. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించనున్నట్టు తెలిసింది. రిజర్వేషన్ల విషయంలో జాప్యం జరుగుతుండటంతో.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయమేదైనా తీసుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక కులగణనపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ.. ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక అందించింది. దీనిపై మంత్రివర్గ భేటీలో చర్చించి.. నివేదికలోని వివరాలను వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది. ఈ అధ్యయనంలో వెల్లడైన వివరాలు, కులాల వారీగా ఇచ్చిన ర్యాంకులను బట్టి ఏయే చర్యలు తీసుకోవాలనేదానిపైనా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. పలు ప్రభుత్వ శాఖల్లో కొన్ని పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది.

**యూరియా నిల్వలు.. సాగునీటి ప్రాజెక్టులపై..**

ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, తగినంత సరఫరా చేయడం లేదని ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అవసరానికి తగిన మేర యూరియా ఇవ్వడంలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలో అసలు రాష్ట్రానికి ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎంతెంత యూరియా అవసరం? ప్రస్తుత ఖరీఫ్‌కు కేంద్రం ఎంత కేటాయించింది? ఇప్పటివరకు ఎంత సరఫరా చేసింది? యూరియా నిల్వల విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటన్న అంశాలపై మంత్రివర్గం సమీక్షించనున్నట్టు సమాచారం. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు సవరించిన అంచనాలపై చర్చించనున్నట్టు తెలిసింది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ఏర్పాటైన పీసీ ఘోష్ కమిటీ.. ప్రభుత్వానికి నివేదిక అందజేసే అవకాశం ఉందని సమాచారం. మంత్రివర్గ భేటీకి ముందే నివేదిక అందితే దానిపైనా లోతుగా చర్చించనున్నట్టు తెలిసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వానలు, జలాశయాల్లో నీటి నిల్వ, కొత్త రేషన్‌కార్డులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుసంధానం, మైనింగ్ శాఖలో కీలకమైన సీనరేజీ చార్జీల్లో పలు మార్పులు, అధునాతన గోశాలల నిర్మాణంపై మంత్రివర్గంలో సమీక్షించనున్నారు. పటాన్‌చెరు సిగాచి పరిశ్రమ ప్రమాదంపై విచారణ కమిటీ తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, దానిపై చర్చించే అవకాశం ఉందని తెలిసింది.

# నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

వీటిపై గొంతు విప్పి ప్రశ్నించాల్సింది కేసీఆర్ దళమేనని, కసితో కొడితే అవతలోడి దిమ్మతిరగాలని అన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సాగు, తాగునీరు సౌలభ్యం కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో మూడేండ్లలో కేవలం రూ.80వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్ గురుకులాల్లో 111మంది విద్యార్థులు కల్తీ ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని అన్నారు. తమ ఇంట్లో పిల్లలకు ఇలాంటి భోజనమే అందిస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైజింగ్ ఎందులో ఉందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలపై సర్వే చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గండ్ర వెంకట రమణారెడ్డి కొనసాగుతారని తెలిపారు. ఎలాంటి భేషజాలకు పోకుండా పాత, కొత్త అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని రమణారెడ్డికి సూచించారు. కూర్చున్న చెట్టును నరుక్కోవద్దని, మాతృ సంస్థను కాపాడుకోవాలని కోరారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన, నేటి కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ చేస్తున్న దోపిడీపై నిలదీస్తాం : కేటీఆర్**

హనుమకొండ జిల్లా పరకాలలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్థాపించిన పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ తీసుకున్న పరకాల, నడికూడ మండలాలకు చెందిన 500మంది మహిళలకు కేటీఆర్ కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు సమీపంలో నాలా నిర్మాణం కోసం రూ.160 కోట్ల దోపిడీకి మంత్రులు, ఎమ్మెల్యేలు తెరలేపారని అన్నారు. ఈ వ్యవహారంపై మండలిలో, శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్ సమీపంలో కాలువ నిర్మాణానికి జనవరి నెలలో రూ.137 కోట్లతో టెండర్లు పిలిచి టెండరింగ్ పూర్తైందన్నారు. అయినప్పటికీ ఆ పనికి తట్టెడు మట్టి కూడా పోయకుండానే మార్చిలో అదే పనికి ఎస్టిమేషన్ సరిపోదంటూ మరో రూ.160 కోట్లు పెంచుతూ రీ టెండర్స్ పిలవడంలో మతలబేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ సమావేశాల్లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, మాజీ వికలాంగుల చైర్మెన్ వాసుదేవ రెడ్డి, మాజీ జెడ్పీచైర్మన్ సాంబారి సాంబారావు, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం 400 మంది రైతులకు రూ.5 లక్షలు ఇచ్చారని, మిగతా వారికి చట్టపరమైన ఇబ్బందుల వల్ల ఇవ్వలేకపోయారని అన్నారు. మిగతా 389 మందికి తెలంగాణ జాగృతి ద్వారా నెలకు రూ.2500 చొప్పున నాలుగు సంవత్సరాలు ఇచ్చి ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను పూర్తిగా నీరుగార్చిందని అన్నారు. రైతు రుణమాఫీ 50శాతం మాత్రమే చేసిందని, రైతు భరోసాను నామమాత్రంగా వేస్తున్నారని ఆరోపించారు. కవులు రైతును పూర్తిగా మరిచారని అన్నారు. పంటలకు మద్దతు ధర ఎక్కడ అని నిలదీశారు. పంట బీమా, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి లింక్ చేస్తామని అంటున్నారని, ఇది సరైంది కదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రైతులను మభ్యపెడుతూనే వస్తుందని అన్నారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వరంగల్‌లో తెలంగాణ జాగృతి వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్య వినయ భాస్కర్, మహిళా అధ్యక్షులు మాధవి, జాగృతి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)



రాంచందర్‌రావు సవాల్ చేశారు.ఆదివారం జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటించిన ఆయన.. కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగు నీరు, పెట్టుబడి సహాయం, ఎరువులను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధాని మోదీ హయాంలో రైతులకు అవసరమైనన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల విద్యార్థినులను రాంచందర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీ డీకే అరుణ ఉన్నారు.

## 2025 జూలై 28, సోమవారం-తెలుగు పంచాంగం




**మాసం- పక్షం**

మాసం: శ్రావణమాసం (అమాంత)

పక్షం: శుక్లపక్షం

**తిథి**

చవితి: జూలై 27 రాత్రి 10:42 నుంచి జూలై 28 గంటల 11:24 వరకు

పంచమి: జూలై 28 గంటల 11:24 నుంచి జూలై 30 మధ్యాహ్నం 12:46 వరకు

**నక్షత్రం**

పూర్వఫాల్గుణి: జూలై 27 సాయంత్రం 4:23 నుంచి జూలై 28 సాయంత్రం 5:35 వరకు

ఉత్తరఫాల్గుణి: జూలై 28 సాయంత్రం 5:35 నుంచి జూలై 29 రాత్రి 7:27 వరకు

**శుభవేళలు**

బ్రహ్మముహూర్తం: ఉదయం 4:22 - 5:10

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 - 12:48

అమృతకాలం: ఉదయం 10:52 - 12:33

ఈ సమయాల్లో వివాహం, వ్యాపార ప్రారంభం, విద్యారంభం మొదలైన కార్యాలు శ్రేయస్కరం

**అశుభ సమయాలు**

రాహుకాలం: ఉదయం 7:34 - 9:10

యమగండం: మధ్యాహ్నం 10:46 - 12:22

దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:48 - 1:39 మరియు 3:22 - 4:13

వర్జ్యం: రాత్రి 1:21- 3:04

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించాలి

- ఇల్లంతకుంటలో మన్ కీ బాత్ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**హుజురాబాద్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాములపల్లిలో ప్రధాని నరేంద్ర మోదీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బూత్ కార్యకర్తలతో కలిసి వీక్షించిన అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ సిద్ధంగా ఉందని, ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పు రాబోతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు విస్మరించబడ్డాయని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని "అవుట్‌డేటెడ్" పార్టీగా అభివర్ణిస్తూ, ఆ పార్టీకి ఓటు వేయడం ప్రజల్లో దండగగా మారిందని అన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, ఇంగ్లే భారతి, తడిగోప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి, రావుల విజయ్, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి, ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, శీలం సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణీ చేసిన

- గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం



**ఎల్బీనగర్,జూలై 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి వేణుమాధవ్ గుప్త ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకములు ఉచితముగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఓరుగంటి వేణుమాధవ్ గుప్త మాట్లాడుతూ ఈ సంవత్సరము పేద విద్యార్థులకు ఉచితముగా నోట్ పుస్తకములు ఇస్తున్నాము మరియు పేద ఆర్యవైశ్యలకు 65 సంవత్సరములు దాటిన వారికి ప్రతి నెల 1000/- రూపాయలు వృత్త్యప్య పెన్షన్ రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ట్రెజరర్ చోలేటి ఆనంద్ గుప్త , ప్రాజెక్ట్ చైర్మన్గా తాడిశెట్టి పశుపతి గుప్తా , ప్రొద్దుటూరు వేణుగోపాల్ గుప్త , రంగా శ్రీధర్ గుప్త , తాడిశెట్టి దయాకర్ గుప్తా ,సోమ శ్రీనాథ్ ,మరియు పూర్వాధ్యక్షులు మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త ,చిదర నాగేందర్ , పాలతి శ్రీనివాస్ ,జక్కస్తూరి లక్ష్మణరావు , చింతల బాలరాజు , ఎం.ఎల్.ఆర్ గుప్తా . కార్యవర్గ సభ్యులు గంగా బాలాజీ గుప్తా, మహిళా అధ్యక్షురాలు లంకలపల్లి మంజుల , కూరా శ్రీనివాస్, కాచం శ్రీనివాస్ , నాగమళ్ళ అనిల్ , మునుగోటి ప్రభాకర్,గజ్వేల్లి సాంబమూర్తి , సముద్రాల రంగయ్య , జూలూరి రాజేష్ , దాచేపల్లి శ్రీనివాస్ , రామారపు రాజేశ్వర్ , ఎడవెల్లి వెంకటేష్ గుప్తా ,మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి కె.సి.ఆర్, నిరంజన్ రెడ్డి కృషి అపారమైనది

- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్



**వనపర్తి,జూలై 27:(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దళిత బిడ్డలకు దళితబంధు పథకం అందించిన ఘనత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుదని, దుర్గంధంగా మారిన కందకాన్ని వాణిజ్యకేంద్రంగా మలచిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిదని పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ అన్నారు .నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 16వ మరియు 21వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత పర్యటన నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఇంటికైనా వెళ్లినా, కె.సి.ఆర్ హయంలోనే సంక్షేమ పథకాలు లభించాయని, కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని స్థానికులు చెప్పినట్లు తెలిపారు. సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మంద రాము మాట్లాడుతూ, "దేశంలోనే తొలిసారిగా దళితులకు ప్రత్యేకంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన మహానాయకుడు కె.సి.ఆర్" అని చెప్పారు. నిరంజన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు సమానంగా అభివృద్ధిని అందించాలనే లక్ష్యంతో దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులను రప్పించి, సి.సి. రోడ్లు, మిషన్ భగీరథ నీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారని వివరించారు. దుర్గంధంగా మారిన కందకాన్ని పరిశుభ్రంగా చేసి వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా స్థానికుల జీవన ప్రమాణాలు, ఆదాయ మార్గాలు మెరుగుపడ్డాయని అన్నారు. దళిత వార్డులు కూడా అభివృద్ధి చెందిన వార్డులకు ధీటుగా ఎదగాలంటే మరోసారి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, డాక్టర్ డ్యానియల్, వార్డ్ అధ్యక్షులు ధ్యారపోగు తిరుపతయ్య, గంధం విజయ్, గొర్ల బాలయ్య, బొజ్జిరెడ్డి, ఖలీల్, ఆస్లాం, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, షేక్ జహంగీర్, ఇమ్రాన్, సూర్యవంశం గిరి, సునిల్ వాల్మీకి, నందిమల్ల రమేష్, గోకం శివ, యుగంధర్ రెడ్డి, సూర్యవంశం మునికుమార్, బొడ్డుపల్లి సతీష్, అనపటి రాము, అలీం, ఎం.డి. మహబూబ్, ఖాదర్, కుమ్మరి రామస్వామి, ఖాదర్న, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవకంటే గొప్ప దానం లేదు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణంలో ఆదివారం మ్మెల్యే తూడి మేఘారెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం స్థానికంగా నిర్మితమైన ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, "వైద్యం కంటే గొప్ప సేవలే లేవు. ఒక వైద్యుడు సమాజానికి జీవంపోసే సేవ చేస్తాడు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు ఈ ఆస్పత్రి ఉపయోగపడుతుందిఅని పేర్కొన్నారు. అదే రోజు నూతన బస్టాండ్ ప్రాంతంలో ప్రారంభమైన ఒక స్టూడియో ప్రారంభోత్సవంలో కూడా పాల్గొన్న ఆయన, యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల పట్ల దృష్టి సారించాలని సూచించారు.
స్వయంగా స్టూడియో ప్రారంభించడం ద్వారా స్థానిక యువతకు ప్రోత్సాహం కలగాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. "అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం. కలలు కనాలని, ఆ కలలను నిజం చేయాలనే తపన ఆయన జీవితంలో ప్రతి అడుగులో కనిపిస్తుంది" అని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమాలన్నీ ప్రజల చైతన్యానికి దోహదపడతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రామ పరిపాలన అధికారి పరీక్ష.

- 19 మంది పరీక్షలకు గైర్హాజరు



**వనపర్తి,జులై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లాలో గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు సర్వేయర్ల ఎంపిక కోసం రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో మొదలైనట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించి హాజరు వివరాలు ఆయన తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్ష జరిగే విధంగా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పాలనఅధికారి పరీక్షకు మొత్తం 62 మంది అభ్యర్థులకు గాను 55 మంది హాజరు కాగా 7 మంది గైర్హాజరయ్యారు. సర్వేయర్ల పరీక్షకు 112 మంది అభ్యర్థులకు గాను 100 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## వెల్దండ మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) నూతన కమిటీ ఎన్నిక

- మిర్యాల రాజయ్య అధ్యక్షుడిగా, బొమ్మిశెట్టి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా ఎంపిక



**వెల్దండ, జూలై 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో ఆదివారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మిర్యాల రాజయ్య మండల అధ్యక్షుడిగా, బొమ్మిశెట్టి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఇతర పదవుల్లో కోశాధికారి పూరి రమేష్, ఉపాధ్యక్షులు వెల్దండ రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు నరసింహ, శ్రీనివాసులు ఎంపికయ్యారు. కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు బచ్చు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శ్రీనివాస్, మోహన్, పాశం యాదగిరి, గంగదారి మల్లేష్, తంబాలు యాదవ్, నూకం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారుఅనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


## మిసైల్ మ్యాన్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కల్వకుర్తి,జులై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత శాస్త్రసాంకేతిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు, సామాన్యుడిగా జన్మించి అసామాన్యుడిగా ఎదిగిన అపరమేధావి, ప్రజల రాష్ట్రపతిగా, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించబడిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నరేష్ నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్పత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, బాలరాజ్, కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు కంది కంటి రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సగర్లను బీసీడీ నుంచి బీసీ ఏలకు మార్చాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సీట్లు కేటాయించాలి
- సగర కళ్యాణ మండపం నిర్మాణం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మేగారెడ్డి




**వనపర్తి,జులై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణస్వీకారంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి, పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ ఎమ్మెల్యేలను కోరారు. మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు. మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ నీ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు.ఈ సమావేశం ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లో కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు జెడ్పిటిసిలు మరియు మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు...

## టిఫిన్ టైమ్ ప్రారంభం లో పాల్గొన్న ఉప్పల



**ఎల్బీనగర్,జూలై 27( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర లో గోవర్ధన్ నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ టైమ్ ప్రారంభం లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెూటల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయికి ఘన పూజలు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం,జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో నాభిశిల(బొడ్రాయి) 3వ వార్షికోత్సవం మరియు బోనాల ఉత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలు చేశారు. ఈ సంధ్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సోదరభావంతో ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మాంఖాల కరుణాకర్ , నాయకులు మంఖాల దాసు, గోదల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల శేఖర్,జంగారెడ్డి, రాములు, ప్రభాకర్ రెడ్డి, సికిందర్ రెడ్డి, టోనీ, శ్యాంలాల్ తో తదితరులు పాల్గొన్నారు.


## ఆకలితో వున్న కొందరికి అన్నప్రసాదము అందించిన నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త



**మహబూబ్ నగర్,జూలై 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహబూబ్ నగర్ రైల్వేస్టేషన్ చౌరస్తా వద్ద వున్న కొందరికి తన అమ్మ వరలక్ష్మి స్వయంగా వండిన ఆహారముతో కాస్త ఆకలిని తీర్చిన సేవాభూషణ్ అవార్డు గ్రహీత నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త .మేము గత కొన్ని సంవత్సరాల నుండి స్వచ్ఛందముగా సేవకార్యక్రమాలు చేస్తున్నాము.ఈ సేవా కార్యక్రమంలు చేయడానికి ముఖ్యకారకులు మొదటగా మా నాన్న మనము ప్రతిరోజు మన జీవితప్రయాణములో ఎంతో మందిని చూస్తుంటాము. అలాంటి వారిలో పేద వారిని మరియు పెద్దవారిని అనగా ధనవంతులను చూస్తున్నాము. అలాంటి వారిలో పేదవారు కొందరు ఒకపూట కూడా ఆహారం దొరకక ఆకలితో కొందరు పస్తులు వుంటున్నారు. ఎలాంటి వారైన ముందు జీవించి, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరికి ఆహారం అవసరం. ఆకలి తీరిందంటే మనిషి ఏదోరకంగా కొంతకాలం జీవించగలడు. రైల్వేస్టేషన్ ఏరియాలో వున్న కొందరికి ఆహారం అందించడం జరిగింది అని చెప్పారు . మేము స్వచ్ఛందముగా ఎన్నో సేవాకార్యక్రమాలను చేస్తువున్నాము. వాటిలో మొదటగా ఆహారమును అందించడం జరుగుతున్నదని,ప్రతి ఒక్కరికి మొదట కావాల్సింది అహరము అని ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ చెప్పారు.

## ఉప్పల్ ఆర్వోబీకి మోక్షం

- చెన్నై నుంచి స్పెషల్ క్రేన్ మూడు గంటలపాటు రైళ్లు నిలిపివేత



**జమ్మికుంట, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉప్పల్ ఆర్వోబీ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో ఊపొచ్చింది. గడ్డర్ల బిగింపు పనులు పూర్తయ్యాయి. ఈ దశ కోసం చెన్నై నుంచి ప్రత్యేక క్రేన్ తెప్పించి, మూడు గంటలపాటు రైళు నిలిపివేశారు. రైల్వే శాఖ అధికారులు ఈ ఘట్టాన్ని అత్యంత కీలకంగా పేర్కొన్నారు. మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి ఆగస్టు చివరికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హామీ ఇచ్చారు.బండి సంజయ్ గతంలో రైల్వే అధికారులను హెచ్చరించి, "పనులు పూర్తికాకపోతే నేనే కూల్చేస్తా" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# పోర్ట్ బ్లేయిర్ లో హ్యాపీ నివాస్ గౌతమి వ్యాలీ వ్యూ బ్రోచర్ విడుదల







**అండమాన్ అండ్ నికోబార్, జూలై 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రెస్టీజియస్ హ్యాపీ నివాస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన కొత్త వెంచర్ గౌతమి వ్యాలీ వ్యూ బ్రోచర్ ను అండమాన్ నికోబార్ ఐలాండ్స్ రాజధాని పోర్ట్ బ్లేయిర్ లో విడుదల చేశారు. పోర్ట్ బ్లేయిర్ శ్రీ విజయ పురం లో శనివారం రాత్రి లెమన్ ట్రీ హెూటల్లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జి.రమేష్, మేనేజింగ్ డైరెక్టర్ హ్యాపీ నివాస్ శ్రీ విజయ పురం (అండమాన్ నికోబార్ దీవులు) మాట్లాడుతూ అండమాన్ నికోబార్ ఐలాండ్స్ లోని హ్యాపీ నివాస్ మరియు ఏపీ ఆర్థిక రాజధాని వైజాగ్ కేంద్రంగా పనిచేస్తున్న రియల్ ఎస్టేట్ రారాజు గౌతమి గ్రూప్ లలో సొంతింటి కలను నిజం చేసుకోవాలనే ప్రజల చిరకాల కోరిక అతి త్వరలో నిజం కాబోతున్నందుకు ఆనందంగా ఉన్నదని అన్నారు. ప్రెస్టీజియస్ హ్యాపీ నివాస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన కొత్త వెంచర్ గౌతమి వ్యాలీ వ్యూ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం అండమాన్ నికోబార్ ఐలాండ్స్ రాజధాని పోర్ట్ బ్లేయిర్ లో విడుదల చేశారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య డెవలపర్స్ (వైజాగ్) చైర్మన్ డి.సుబ్బారెడ్డి, గౌతమి గ్రూప్ (వైజాగ్) చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి పాల్గొనడం ఆనందదాయకంగా ఉందని జి.రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి గ్రూప్ (వైజాగ్) చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, సూర్య డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి ల తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్కెటింగ్ (వైజాగ్) కె.ప్రకాష్ బాబు తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో పోర్ట్ బ్లేయిర్ లో నివసిస్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందని జి.రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ బ్లేయిర్ మరియు పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ గౌతమి వ్యాలీ వ్యూ బ్రోచర్ పై ఆసక్తి కనపరిచారు.

## అట్టహాసంగా షష్టిపూర్తి మహెూత్సవం, వనభోజనాలు

- కిసాన్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ




**కరీంనగర్, జూలై 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కిసాన్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం మరియు మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఎల్ఎండి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో షష్టిపూర్తి మహెూత్సవం మరియు వనభోజనాలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు, గోపూజలు నిర్వహించగా, 60 సంవత్సరాలు దాటిన దంపతులకు షష్టిపూర్తి కార్యక్రమం నిర్వహించి వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పిల్లలు, మహిళలు, పెద్దలు అందరూ సంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనగా, కార్యక్రమం సాంస్కృతిక, సామాజిక పరంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దొంతుల మనోహర్, ప్రధాన కార్యదర్శి సిరిపురం తిరుపతి, కోశాధికారి ఉప్పల రాము, ప్రోగ్రాం కన్వీనర్ బళ్ళు శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు కైలాస నాగశిరోమణి, కోశాధికారి పుప్పాల ప్రాతిమా, జిల్లా సంఘం నాయకులు, మహిళా సంఘం ప్రతినిధులు, కిసాన్ నగర్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగకు



**ఆమనగల్లు, జూలై 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మండలంలోని శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీలో ఆదివారం గిరిజన మహిళలు భక్తి శ్రద్ధలతో సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ డప్పు వాయిద్యాల నాదంతో తండాలోని ముఖ్య కూడళ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలను సీత్లాభవాని మాతకు నైవేద్యంగా సమర్పించారు.ఆరోగ్యం బాగుండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు పండాలని, పాడి పశువులు క్షేమంగా ఉండాలని గిరిజనులు ప్రార్థనలు చేశారు. సప్త మాతృకలైన మెరామ, తొల్జ, మంత్రాల్, కంకాళి, హింగ్ల, ద్వార్లగర్, సీత్లాభవానిలకు పూజలు నిర్వహించారు. ఈ పండుగ గిరిజనుల ఆధ్యాత్మిక జీవనశైలికి ప్రతీకగా నిలుస్తోంది.తెలుగు వారి పండుగలు ఉగాదితో ప్రారంభమవుతాయనేది సాధారణంగా తెలిసిన విషయం. అదే విధంగా బంజారాల సంప్రదాయ పండుగలు సీత్లా పండుగతో ప్రారంభమవుతాయని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ శంకర్, మాజీ ఎంపీటీసీ రాములు, విజయ్ రాథోడ్, నాయక్ శ్రీను, కార్బరి వశ్రం నాయక్, పత్య నాయక్, జైపాల్, నరేష్, జనూ, ప్రవీణ్, సందీప్, ప్రశాంత నాయక్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# ఉయ్యాలవాడ గురుకుల విద్యార్థినుల అస్వస్థతపై స్పందించిన అధికారులు

- మంత్రి జూపల్లి పరామర్శ
- బాధ్యులపై చర్యలకు ఆదేశం



**నాగర్‌కర్నూల్, జూలై 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి భోజనం అనంతరం విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన పాఠశాల సిబ్బంది 60 మంది బాలికలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం 50 మందిని డిశ్చార్జ్ చేయగా, మిగిలిన 10 మంది చికిత్స పొందుతున్నారు. వారంతా ప్రస్తుతం స్థిర స్థితిలో ఉన్నారని వైద్యులు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ, పూర్తిగా తోడుకోని పెరుగు సేవనమే అస్వస్థతకు కారణమని స్పష్టం చేశారు. విద్యార్థులకు తగిన వైద్యం అందించేందుకు యాజమాన్యం అప్రమత్తమైందని వివరించారు.ఈ ఘటనపై స్పందించిన జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ పి. అమరేందర్, దేవసహాయం, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మిలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వైద్యులతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆహార నాణ్యతపై నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులుగా వ్యవహరించాలని, శానిటేషన్, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అదనపు కలెక్టర్ పి. అమరేందర్ మాట్లాడుతూ, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి ప్రమాదం లేదని, భోజన పదార్థాలు, త్రాగునీటి శాంపిళ్లు పరీక్షకు పంపామని వెల్లడించారు. నివేదికల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గురుకుల బీసీ వెల్ఫేర్ సెక్రటరీ సైదులు, అదనపు బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు పూనుకుంటున్నారు.

## కరీంనగర్‌లో మన్ కీ బాత్ కార్యక్రమం



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జ్యోతి నగర్‌లో 163వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు పబ్బాల ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవీ ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ కార్యాలయ ఇన్‌చార్జి రాగి సత్యనారాయణ, శక్తి కేంద్ర ఇన్‌చార్జి రెడ్డడ్డి శ్రీనివాస్ (బాలు), 166వ బూత్ అధ్యక్షుడు దయ్యాల కరుణాకర్, నాయకులు వోల్లెం సంజీవ్ కుమార్, దయ్యాల అశోక్ కుమార్, కర్రె రాజ మల్లయ్య, పరకాల ఆంజనేయులు, పబ్బాల సత్యం తదితరులు హాజరయ్యారు.

## జల్ పల్లిలో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్ యాదగిరి



**జల్ పల్లి,జులై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపాలిటీ లో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి, బోనాల పండుగ సందర్భంగా వై యాదగిరి మాట్లాడుతూ గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ బోనాలు సమర్పించుకోవడం జరిగింది. జలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలందరి పైన.. అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా నిండు నూరేళ్లు ఉండాలని ఆ యొక్క గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై శివకుమార్, పోతురాజు వై శ్రీనాథ్. రోహిత్ పాల్గొన్నారు.

## బాలయ్య నగర్ సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి



**గాజులరామారం, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాలయ్య నగర్ లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి సంబంధించి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, "బాలయ్య నగర్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వృద్ధాశ్రమం నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వాసవి వృద్ధాశ్రమం 2025-2027 సంవత్సరాల కమిటీకి అధ్యక్షునిగా శ్రీ సామ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొమురవెల్లి వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో సర్వసభ్య సమావేశం నిర్వహించగా, నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## మంచాల మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ఆర్వీఎల్ఎల్బీఎస్ ఆధ్వర్యంలో 70 మందికి పరీక్షలు, 14 మందికి ఉచిత ఆపరేషన్లు





**మంచాల, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం (ఆర్వీఎల్ఎల్బీఎస్) మంచాల మండలం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించారు. బసవేశ్వరుడు జరిపిన సంఘ సేవను స్ఫూర్తిగా తీసుకుని, లయన్స్ క్లబ్ వైద్య బృందం సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు.ఆర్వీఎల్ఎల్బీఎస్ గౌరవ అధ్యక్షులు డా. యస్. కె. బిక్షపతి మాట్లాడుతూ, "నిరుపేదలు, వయోవృద్ధులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. ఆర్వీఎల్ఎల్బీఎస్ కేంద్ర కమిటీ సభ్యులు శెట్టి శివ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్ శ్రీ మహాత్మా బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. సంఘ సేవలో భాగంగా దినేష్ పాటిల్ రూ.5000 విరాళంగా అందించారు.ఈ శిబిరంలో 70 మందికి కంటి పరీక్షలు, 22 మందికి కళ్లద్దాల పంపిణీ, 14 మందికి ఆగస్టు 11న ఉచిత ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు డా. బిక్షపతి తెలిపారు. లయన్స్ క్లబ్ డాక్టర్ యమ్. యస్. రెడ్డి ఆర్థిక సహకారం అందించారు.కార్యక్రమంలో ఆర్వీఎల్ఎల్బీఎస్ మండల అధ్యక్షులు కొత్తూరు శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి జక్క హరీశ్, జిల్లా అధ్యక్షులు యం. అనీల్ కుమార్, గౌరవ అధ్యక్షులు మాయిని ఆనందప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ్, దూది ప్రవీన్, యూత్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, మండల కార్యవర్గ సభ్యులు ఈశ్వరప్ప, పెంటప్ప, సతీశ్, నాగ బూషన్, పరమేశ్, ఏ. రాజప్ప, కోటప్ప శివ, వీర మల్లప్ప, రాజేశ్వర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలనగర్ డివిజన్‌లో బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం

- ఈటల రాజేందర్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభం



**బాలనగర్, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బాలనగర్ డివిజన్‌లో బీజేపీ నూతన పార్టీ కార్యాలయం శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, "ఈ కార్యాలయం ద్వారా పార్టీ కార్యకలాపాలు మరింత పటిష్టంగా నిర్వహించబడతాయి. ప్రజలకు దగ్గరగా సేవలందించేందుకు ఇది కేంద్రంగా నిలుస్తుంది" అని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బాలనగర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈసెట్ లో 16వ ర్యాంక్ సాధించిన మహేష్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాసాపూర్ ఆర్కే5 కాలనీకి చెందిన మహేష్ డిప్లొమా ఈసెట్లో స్టేట్ 16వ ర్యాంక్ సాధించడంతో స్థానికంగా ఘనంగా సన్మానించారు. యువత చెడు వేసనాలకు దూరంగా ఉండి మహేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పెద్దలు సూచించారు.

# 18 నెలలు - 18 పథకాలు - 18 రోజులు

❍ మిర్యాలగూడలో కాంగ్రెస్ సంక్షేమ పథకాల ప్రచారం ప్రారంభం



**మిర్యాలగూడ, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా "18 నెలలు – 18 పథకాలు – 18 రోజులు" అనే కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ నగర్ 8వ వార్డులో పర్యటించి, కరపత్రాల ద్వారా పథకాల వివరాలను ప్రజలకు అందించారు. ఆయన మాట్లాడుతూ, "గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఏ సంక్షేమం జరగలేదు. కమిషన్ల కోసం ప్రజాధనం వృథా చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే పేదల కోసం అనేక పథకాలు అమలు చేసింది" అని అన్నారు.రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతు రుణమాఫీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రస్తావిస్తూ, "ఇది పేదల ప్రభుత్వం" అని పేర్కొన్నారు. అలాగే, "ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కార్యకర్తలు కృషి చేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ, చక్రి యువసేన, బీఎల్ఆర్ బ్రదర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల్లోకి పథకాలను గడప గడపకు తీసుకెళ్లేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆదిభట్లలో ఘనంగా పోచమ్మ బోనాలు

❍ బోనమెత్తిన మాజీ జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం,జూలై 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** ఆదిభట్లలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ బోనాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో బోనాలతో డబ్బు వాయిద్యాలు మధ్య మంచాల మండల మాజీ జడ్పీటీసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిభట్ల గ్రామ ప్రజలు బంధుమిత్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మిత్రుల ఆసరా

❍ స్నేహ బంధాన్ని చాటిన పదవతరగతి స్నేహితులు



**ఎలిగేడు, జూలై 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** సుల్తానాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముద్రవేణి నరేష్ కుటుంబానికి పదవతరగతి మిత్రులు (2007 –08 బ్యాచ్) మానవీయతను చాటుతూ ఆర్థికంగా అండగా నిలిచారు. మిత్రులందరూ కలిసి నరేష్ కుటుంబ సభ్యుల పేరుతో రూ.20,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి తమ స్నేహ బంధాన్ని మరింత బలంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, "స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండటం మన బాధ్యత. మానవీయతకు ఇది చిన్న ఉదాహరణ మాత్రమే. నరేష్ మన మిత్రుడు మాత్రమే కాదు, మాకు కుటుంబ సభ్యుడిలా," అని భావోద్వేగంగా తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ యువనేత ప్రశాంత్

**ఓబులవారిపల్లి,జూలై 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కడప జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి యువనేత ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయన కలవడం జరిగింది. రాష్ట్ర అధిష్టానం అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు పర్యటిస్తున్న నేపథ్యంలో మొదటి విడతగా ఆదివారం కడప జిల్లా లో పర్యటించడం జరిగిందని ఒక చేతిలో జెండా మరో చేతిలో కార్యకర్తల భరోసానిస్తూ పార్టీని బలోపేతం చేస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బహిరంగంగా ప్రకటించడం జరిగిందని బిజెపి యువనేత ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు పంచుతామంటే జరిగేది యుద్ధమే.

❍ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు

❍ ఎంపీ డీకే అరుణ



**వనపర్త, జూలై 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్):** 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు పంచుతామంటే జరిగేది యుద్ధమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్త రెడ్డి సమన్వయంతో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాగద్వాల మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కు మర్రి కుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీస్తూ ఛత్రపతి శివాజీ చౌరస్తాలో పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణమ్మ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా గజమాలతో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో, సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ ,కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని మాదక ద్రవ్య తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల జాగీర్ కాదని పార్లమెంట్లో తెలంగాణ బిల్లు సమయంలో టిఆర్ఎస్ పార్టీ కున్న ఇద్దరి ఎంపీలు కూడా ఓటింగ్లో పాల్గొనలేదని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకునా బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతుతోనే బిల్లు పాస్ అయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారని టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల అవినీతిరహిత పాలన వికసిత్ భారత్ లక్ష్యాన్ని గడపగడపకు తెలియజేసి స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఘనవిజయం సాధించి పెట్టాలని చెబుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీలకు 42% రిజర్వేషన్లపై బిజెపి కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తుందని, బీసీల 42% రిజర్వేషన్లలో ముస్లింలకు 10%ఇవ్వడం బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రిజర్వేషన్ ఇస్తేనే హైకోర్టు కొట్టి వేసిందని రాబోయే డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వంలో ముస్లింలను కలపకుండా 42% రిజర్వేషన్ కేవలం బీసీలకే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ మంత్రివర్యులు డీకే అరుణమ్మ మాట్లాడుతూ పేద ప్రజలత ఆర్థికంగా ఎదగాలని ఆర్థికంగా ఎదిగిన రోజే పేదరికం పోయి ఆర్థిక సమానత్వంసాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిద్ భారత్ లక్ష్యంతో పేదలకు మహిళలకు, యువకులకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విద్యారంగం, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధిని కూడా అత్యధిక కేటాయిస్తున్నారని కరోనా సమయము నుండి నేటి వరకు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారని, ప్రతి రైతుకు పీఎం కిసాన్ సన్మాన్ నిధి6000/ఎ ఇస్తూ చరిత్రలోనే అత్యధికంగా రైతులకు మద్దతు ధర 2360/– మరియు ఎరువులకు ఇచ్చే సబ్సిడీతో ప్రతి రైతుకు ఎకరానికి 21000/– సాయం నరేంద్ర మోడీ అందిస్తున్నాడని ఈ విషయాలను ప్రతి కార్యకర్త ప్రతి రైతుకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని ఈనాడు ఏ గ్రామానికి పోయిన ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అధికారంలో రావాలని ప్రజలనుకుంటున్నారని దానికి బీజం వేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ లను అత్యధికంగా బిజెపి గెలవాలని పదేండ్ల అవినీతి టిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారని 421 హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలైనా మాటలు తప్ప రేవంత్ చేతుల్లో లేదని రెండు వేల పెన్షన్ 4000 చేస్తాం ప్రతి ఆడబిడ్డకు 2500 ఇస్తాం కళ్యాణ లక్ష్మి స్కీం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం నిరుద్యోగ యువతకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి డిగ్రీ చదివే అమ్మాయిలకు ఉచిత స్కూటీ ఎస్సీ ఎస్టీలకు అధిక శాతం నిధులు ఇస్తామని రైతు భరోసా రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు ఏడాదికి 15000 రెండు లక్షల రుణమాఫీ మొదలగు కాంగ్రెస్ వైఫల్యాలను మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీ పోతుగంటి రాములు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు డా.రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, గౌని హేమారెడ్డి, మోర్చాల రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్ ,కదిరె మధు, అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ,జిల్లా నాయకులు సుమిత్రమ్మ, కుమారస్వామి, వెంకటేశ్వర రెడ్డి, బాశెట్టి శ్రీను, సీతారాములు, పెద్దిరాజు, బోయల రాము ,శివారెడ్డి, తిరుమలేష్, బాబురావు, రాఘవేందర్ గౌడ్ అశ్విని రాధా ,ఎండి ఖలీల్, రవి నాయక్, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ గౌడ్, వెంకటేష్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, బుచ్చిబాబు గౌడ్, నాగరాజు, క్రాంతి నాయుడు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలంలో మంత్రి పర్యటన



**హుస్నాబాద్, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగలపల్లి గ్రామంలో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. స్కూల్ స్థలాన్ని చదును చేస్తున్న పనులను సమీక్షించి అధికారులతో మాట్లాడారు. విద్యుత్ పోల్స్ వెంటనే తొలగించాలని సూచించారు. తోట వాతావరణాన్ని కలిగించేలా కరివేపాకు, మునగ, జామ మొక్కలను నాటాలని సూచించారు.స్కూల్ నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను మంత్రి పరిశీలించగా, స్కూల్ భవనాలు, గ్రౌండ్ తదితర అంశాలపై కలెక్టర్ హైమవతి సమగ్రమైన వివరాలు ఇచ్చారు. రోడ్డు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కాటమయ్య రక్షణ కవచాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు నిలిపివేసిందని, తమ ప్రభుత్వం రాగానే ప్రజల అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు కోహెడ మండలంలో 1117 కొత్త రేషన్ కార్డులు, 1996 మంది పేర్లను కార్డుల్లో చేర్చినట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఒక్క ఇంటి పథకం అమలుకాకపోయినా, తమ ప్రభుత్వం 506 ఇందిరమ్మ ఇళ్లు అందించిందని, వాటిలో 432 ఇళ్ల నిర్మాణం కొనసాగుతుందని వివరించారు.ఇళ్లు ప్రారంభించని 72 మందికి శ్రవణం వచ్చిందని, వీలైనంత త్వరగా నిర్మాణం ప్రారంభించాలని ప్రజలకు సూచించారు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత వెంటనే అకౌంట్లలో లక్ష రూపాయలు జమవుతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా వారికి రుణం కూడా లభిస్తుందని తెలియజేశారు. మండలంలోని మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. "విషతుల్యమైన ప్లాస్టిక్ పాత్రల్లో వేడి అన్నం తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అందరూ స్టీల్ పాత్రలు వాడాలి," అని కోరారు. అలాగే స్కూళ్ల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూళ్లకంటే మెరుగ్గా తయారుచేయనున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు టికెట్లు, శాదీ ముబారక్, వడ్డీలేని రుణాలు వంటి పథకాలు ప్రస్థానం పొందుతున్నాయని వివరించారు. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచారని, ఉపాధి అవకాశాల కోసం కూడా కృషి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఖాళీ చేసిన గల్లాతోనూ మా ప్రభుత్వం ప్రజల సేవలో ముందుకు సాగుతోంది. మీ ఆశీర్వాదం మా ప్రభుత్వానికి అండగా ఉంటుంది," అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలను ఉద్దేశించి అన్నారు.

# బాచుపల్లిలో ఘనంగా పోచమ్మ, రధమ్మ బోనాలు

❍ ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి



**బాచుపల్లి, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి " స్వగ్రామమైన బాచుపల్లిలో శ్రీ శ్రీ పోచమ్మ మరియు శ్రీ శ్రీ రధమ్మ అమ్మవార్ల బోనాలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చీఫ్ విప్ మరియు శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొన్నారు. "ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాం" అని నేతలు పేర్కొన్నారు.

# హుస్నాబాద్‌లో పొన్నం సంక్షేమ శంఖారావం

## నూతన రేషన్ కార్డులు, స్టీల్ బ్యాంక్, సోలార్ యూనిట్ల పంపిణీ



**హుస్నాబాద్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు, సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే. హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు రాలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం 26 వేల కొత్త కార్డులను జిల్లాకు మంజూరు చేసిందని తెలిపారు. హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త కార్డులు, 1882 మంది కొత్త సభ్యుల చేర్పుతో 5600 మందికి సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. ఇళ్ల విషయంలో కూడా గతంలో ఒక్క ఇల్లు రాకపోయినా, తమ ప్రభుత్వం 310 ఇండ్లు మంజూరు చేసిందని, అవసరమైన వారికి మరిన్ని ఇళు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ క్యాంటీన్, అమ్మ ఆదర్శ పాఠశాలలు, మహిళా సంఘాలకు బస్సులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హైదరాబాద్‌లో ప్రత్యేక వ్యక్తిని నియమించి, సిఎంఆర్ఎఫ్ ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు 13 రకాల స్టీల్ సామాన్లతో కూడిన స్టీల్ బ్యాంక్‌ను 21 మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. "ప్లాస్టిక్ వాడితే 1 రూపాయి జరిమానా వేస్తాం. ఆరోగ్యవంతమైన హుస్నాబాద్‌ను నిర్మించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. వనమహోత్సవం సందర్భంగా తులసి, జామ, నిమ్మ, మునగ, కరివేపాకు మొక్కలను ప్రతీ ఇంట్లో నాటాలని సూచించారు. మహిళా సంఘాలకు బస్సులు ఇవ్వడం తన బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హైమవతి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు చక్కగా నిర్మిస్తున్నారని, త్వరగా గృహప్రవేశాలు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు 8 కోట్ల విలువైన సోలార్ యూనిట్లు, 44 లక్షల విలువైన వడ్డీలేని రుణాలు, స్టీల్ బ్యాంక్‌లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లిలో ఫిర్దౌస్ మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

- ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫిర్దౌస్ మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్ ను ముస్లిం మైనారిటీ సభ్యులు, అధికారులు సమక్షంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో మత తారతమ్యాలు లేకుండా హిందూ-ముస్లింలు కలిసి మెలిసి జీవిస్తున్నారని ప్రశంసించారు. మైనారిటీ వాడల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముస్లిం ప్రజలకు కబ్రిస్తాన్ కోసం 2 ఎకరాల భూమిని మంజూరు చేయించామని గుర్తు చేశారు. త్వరలో షాది ఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు ఎంఎ మొయిద్, ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పీకే రామయ్య కాలనీ స్కూల్ సమస్యకు పరిష్కారం

ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో డైనింగ్ హాల్, మట్టి ఫిల్లింగ్ పనులు పూర్తి



**రామగుండం, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాత రెండవ డివిజన్, నూతనంగా ఏర్పడిన మొదటి డివిజన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్నారులు మధ్యాహ్న భోజన సమయంలో చెట్ల కింద కూర్చొని భోజనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుక్కలు, పందులు పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని హెడ్ మాస్టర్ చిగురు వసుంధ సమాచారం అందించడంతో, డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ ఈ సమస్యను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదేశించగా, ఆరు నెలల క్రితం హాల్ నిర్మాణం పూర్తయింది. అయితే స్కూల్ గ్రౌండ్‌లో మట్టి ఫిల్లింగ్ లేకపోవడంతో వర్షాకాలంలో పిల్లలకు ప్రమాదం ఏర్పడుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆదివారం రోజున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మట్టి ఫిల్లింగ్ పనులు ప్రారంభమయ్యాయి. డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ, "18 సంవత్సరాలుగా పట్టించుకోని సమస్యను ఇప్పుడు పరిష్కరించారు. స్కూల్ పిల్లల తరఫున, ప్రజల తరఫున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, ఎన్టీపీసీ, కార్పొరేషన్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్కూల్ ఉపాధ్యాయులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన, సర్వేయర్ పరీక్షలపై అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ పర్యవేక్షణ



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల తుది పరీక్షలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమీక్షించారు. వీఆర్వో, వీఆర్ఏలను గ్రామ పాలన అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో నిర్వహించిన పరీక్షకు 172 మంది హాజరయ్యారు. తాజాగా మరో అవకాశం కల్పించగా 37 మంది దరఖాస్తు చేసుకొని 30 మంది పరీక్ష రాశారు. అదే విధంగా, లైసెన్స్ సర్వేయర్ శిక్షణ పొందిన 274 మంది అభ్యర్థుల్లో 233 మంది తుది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్, ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## హుస్నాబాద్‌లో మంత్రి పర్యటన

- ప్రజా సమస్యలపై స్పందన
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వేగం పెంచాలని అధికారులకు ఆదేశాలు



**హుస్నాబాద్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాదయాత్రగా పర్యటించారు. గోదంగడ్డ నుండి రెడ్డి కాలనీ వరకు రోడ్డు పరిస్థితిని పరిశీలించి, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. 4వ వార్డులోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద ములుగురి పద్మ, 2వ వార్డులో జాల రాజుకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన మంత్రి, పనులు కొనసాగుతున్న లబ్ధిదారులకు బిల్లులు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక కొరతపై స్పందించిన మంత్రి, సమస్యను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై మంత్రి వ్యాఖ్యలు:**

"హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోంది. బేస్మెంట్ పూర్తయిన లబ్ధిదారులకు లక్ష రూపాయల సహాయం త్వరగా అందుతోంది. మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం తీసుకునే అవకాశం ఉంది. ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి. ఇసుక సరఫరాలో ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలి," అని మంత్రి పేర్కొన్నారు.

## మంథని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కుడుదుల వెంకన్నకు మంత్రి అభినందనలు

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయండి- శ్రీధర్ బాబు



**మంథని, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంథని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కుడుదుల వెంకన్న, వైస్ చైర్మన్, డైరెక్టర్లు కలిసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. వారి సమస్యలకు వెంటనే స్పందించాలి. మార్కెట్ కమిటీ రైతుల వెన్నంటి నిలవాలి" అని సూచించారు. కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల చైర్మెన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా సమీక్షలో కీలక సూచనలు

- అధికారి సర్ఫరాజ్ ఆదేశాలతో అప్రమత్తం




**కరీంనగర్, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లాలో భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో ఆపద మిత్ర వాలంటీర్లను సిద్ధంగా ఉంచాలని, చెరువులు-జలాశయాలను పరిశీలించాలని ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. యూరియా అక్రమ వినియోగంపై గోదాముల్లో తనిఖీలు, రైతుల రిజిస్టర్లు, టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరానికి మించి వినియోగం వల్ల నేల నాశనం అవుతుందని, రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. డెంగీ, మలేరియా కేసులపై స్పందించి, ప్రభావిత ప్రాంతాల్లో సర్వే, మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షపాతం 371.7 ఎంఎం, లోయర్ మానేరులో 6.49 టీఎంసీ నీటి నిల్వ ఉందని కలెక్టర్ వివరించారు. సమీక్షలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ సునీల్ రావుపై తప్పుడు ప్రచారం

- బీజేపీ నేతల ఫిర్యాదు
- కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ మేయర్ సునీల్ రావుపై సోషల్ మీడియాలో తప్పుడు వ్యాఖ్యలు, వీడియోలు పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ ఫిర్యాదు చేశారు. వివిధ డివిజన్లకు చెందిన బీజేపీ నేతలు ఈ ఫిర్యాదులో, సునీల్ రావు పరువు నష్టం కలిగించేలా సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి చర్యలు రాజకీయంగా దుష్ప్రభావం కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు.

## బూరుగుపల్లిలో మన్ కీ బాత్ వీక్షణ

- అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ సమక్షంలో కార్యక్రమం



**బోయినపల్లి, జూలై 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామం 188వ బూత్‌లో ఆదివారం జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నేతలతో కలిసి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ, ఆగస్టు 23 నేషనల్ స్పేస్ డే సందర్భంగా నమో యాప్ ద్వారా ప్రజలు సూచనలు పంపించాలన్న పిలుపు మోదీ ఇచ్చినట్టు తెలిపారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని, మోదీ కొనియాడినట్టు వివరించారు. కార్యక్రమంలో నలిమెల రజనీకాంత్, బోయిన ప్రసాద్, సాయికుమార్, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బ్రాండ్ ఫ్యాక్టరీ ప్రారంభం

- నాణ్యమైన దుస్తులు అందించండి
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కోర్టు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదివారం ప్రారంభించారు. షాప్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక గజమాలతో సన్మానించి, షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు దీటుగా కరీంనగర్ ప్రజలకు నాణ్యమైన దుస్తులు అందించాలి అని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు నందెల్లి మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, షాప్ నిర్వాహకులు పులి అజయ్ గౌడ్, సత్యపాల్ రెడ్డి, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కట్టరాంపూర్‌లో మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- 76 మంది ఆరోగ్య పరీక్షలు
- వర్షాకాల జాగ్రత్తలపై అవగాహన



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కట్టరాంపూర్ గౌతమి నగర్ ఎస్సీ, ఎస్టీ బస్తీలో మాధవ సేవా సమితి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. 76 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు నేతృత్వంలో డాక్టర్ సప్తఋషి, డాక్టర్ సురేష్, డాక్టర్ లిఖిత, డాక్టర్ కనకరాజు వైద్య సేవలు అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సి.ఎ. నిరంజన్ చారి, కామరపు ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు, స్వయంసేవకులు కీలక పాత్ర పోషించారు.

# గురుద్వారా నూతన కమిటీకి టీఎన్జీవో అధ్యక్షుల అభినందనలు

- సేవకులే నాయకులవుతారు
- దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇటీవల జరిగిన కరీంనగర్ గురుద్వారా ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన సర్దార్ హర్విందర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఏస్పాల్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, మెమొంటో బహుకరించారు. "సేవకులే నాయకులవుతారు. బాధ్యత తీసుకుని పని చేస్తే మనమే నాయకులం అవుతాం. హర్విందర్ సింగ్ విజయం అందుకు నిదర్శనం," అని దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురుద్వారా సభ్యులు పెట్టిన విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హర్విందర్ సింగ్, దీపక్ సింగ్, ఇతర గురుద్వారా సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక - జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గం లోని బాధితులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదలకు వరం సీఎంఆర్ఎఫ్, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మరుస్తా

- ఎమ్మెల్యే నాయిని దృఢ సంకల్పం
- అండర్-17 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు




**హనుమకొండ, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హనుమకొండ ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2025 ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడు రోజుల పోటీల్లో విజేతలకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అంతర్జాతీయ ప్రమాణాల క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయని తెలిపారు. యువత ప్రతిభకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి సాయి ఆశ్రిత్, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం

వైద్య, విద్యా రంగాలకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం
-బండి సంజయ్



**కరీంనగర్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో 23.75 కోట్ల కేంద్ర నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ భవనాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వైద్య, విద్యా రంగాలకు మోదీ ప్రభుత్వం మూడు రెట్లు అధికంగా నిధులు కేటాయించిందని, పీఎం-ఏబిహెచ్ఐఎం పథకం కింద దేశవ్యాప్తంగా అత్యవసర వైద్య సేవల కోసం క్రిటికల్ కేర్ బ్లాక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఎయిమ్స్ సంఖ్య 7 నుంచి 30కి, ఎంబీబీఎస్ సీట్లు 51 వేల నుంచి 1.18 లక్షలకు, పీజీ సీట్లు 31 వేల నుంచి 74 వేలకుపైగా పెరిగాయని వివరించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నప్పటికీ, డాక్టర్లు, సిబ్బంది నియామకం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, వీలైనంత త్వరగా సేవలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే పరమావిధిగా జి.సుహాన్ రెడ్డి జన్మదిన వేడుకలు....







- కేర్ వారియర్స్ అనాధ విద్యార్థులకు స్కూల్ బుక్స్ అందజేత...
- అన్నదాన కార్యక్రమం..ఔదార్యాన్ని చాటిన గుజ్జ వీణ- సతీష్ రెడ్డి దంపతులు...

**హైదరాబాద్, జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అవకాశం దొరికితే చాలు సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండే గుజ్జ సతీష్ రెడ్డి, వీణ దంపతుల తనయుడు జి.సుహాన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వినూత్నంగా నిర్వహించారు. తుర్కయంజాల్ లోని కేర్ వారియర్స్ అనాధ ఆశ్రయ విద్యార్థులకు స్కూలు బుక్స్ వితరణ చేయడం జరిగింది. వివరాలలోకి వెళ్తే తుర్కయంజాల్ కు గుజ్జ వీణ, సతీష్ రెడ్డి పెద్ద కుమారుడు సుహాన్ రెడ్డి పుట్టినరోజు. ఎక్కడో నగర శివారు తుర్కయంజాల్ ప్రాంతంలో నివాసం ఉండే జి.సతీష్ రెడ్డి, వీణ దంపతుల కుటుంబం సేవా దృక్పథంలో మాత్రం ముందుంటుంది. వాళ్ల ఇంట్లో కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలు, శుభకార్యాలు వస్తే చాలు సకుటుంబ సపరివారంగా పురస్కరించుకొని సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా గతంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఆ దంపతులు ఆధ్వర్యంలో జరిగాయి. ఇదిలా ఉండగా ఆదివారం (27వ తేదీ జులై) సతీష్ రెడ్డి, వీణ దంపతుల ప్రియమైన పెద్ద కుమారుడు జి.సుహాన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని తుర్కయంజాల్ కేర్ అనాధ ఆశ్రమంలో నోటు పుస్తకాలకు ఇబ్బంది పడుతున్న 6 మంది విద్యార్థులకు 9వేల రూపాయల చెక్కును కేర్ వారియర్స్ నిర్వాహకులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా అనాధ విద్యార్థులకు ఆదివారం రాత్రి భోజనం సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఆ అబ్బాయిని వారి తల్లిదండ్రులను, అమ్మమ్మ లక్ష్మి, నానమ్మ ఇందిరమ్మ, తాతయ్యలు లింగారెడ్డి శేఖర్ రెడ్డి లను కేర్ వారియర్స్ నిర్వాహకులు అభినందించారు. ఏది ఏమైనప్పటికి తాము సంపాదించే దాంట్లో కొంతమేరకు బీద ప్రజలకు సేవ చేసి తృప్తిని, సంతృప్తిని పొందే వీణ సతీష్ రెడ్డిల- దంపతులను అభినందించాల్సిందే.

# బోడుప్పల్ లో ఘనంగా బీరప్ప బోనాలు





**మేడిపల్లి,జూలై 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పోరెషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆద్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయమైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ లో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు. పిల్లపాపలు చల్లగుండాలని మొక్కులు తీర్చుకున్నారు. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ,సారి కురుమ సానికె శశికుమార్ కురుమ,కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ,ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సింహ్మ కురుమ,కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు కురుమ,బండ బీరప్ప కురుమ,జోగు మల్లయ్య కురుమ,బెల్లపూరి మధు కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ,జోగు సుధాకర్ కురుమ,మాల్ల కృష్ణ కురుమ,బడికె సోములు కురుమ,వాసూరి యాదగిరి కురుమ,కాటం స్వామి కురుమ,నకిర్త సోములు కురుమ,సోమరాజ్ కురుమ,సానికె యాదగిరి కురుమ,కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.